విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



జిల్లా వ్యాప్తంగా పలువురు డిప్యూటీ తహశీల్దారులు బదిలీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అల్లూరు డిటి చెంచయ్య, దగదర్తి డిటి గా బదిలీ అయ్యారు. దగదర్తి డిటి గీతను కావలి ఎలక్షన్ డిటిగా బదిలీ చేశారు. కావలి ఎలక్షన్ డిటి నాగలక్ష్మి అల్లూరు డిటిగా బదిలీ అయ్యారు. సెలవులో ఉన్న పవన్ రాపూరు రీ సర్వే డిటిగా బదిలీ అయ్యారు. ముత్తుకూరు డిటి సునీల్ రాపూరు డిటిగా బదిలీ అయ్యారు. నెల్లూర్ రూరల్ ఎలక్షన్ డిటి అనూరాధ పొదలకూరు రీసర్వే డిటిగా బదిలీ అయ్యారు. పొదలకూరు రీసర్వే డిటి ఆషర్ రూరల్ ఎలక్షన్ డిటిగా బదిలీ చేస్తూ కలెక్టర్ హరినారాయణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిపాడ్, మీటింగ్, ప్రదేశాల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాకు రానున్న సందర్భంగా హెలిపాడ్, మీటింగ్, పార్కింగ్ ప్రదేశాలను ఎస్పి డాక్టరు కె.తిరుమలేశ్వర రెడ్డి, కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ఇతర జిల్లా అన్ని విభాగాల అధికారులతో కలిసి కావలిలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ ను, మీటింగ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఎస్పి సంబంధిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పూర్తి పర్యటన ఏర్పాట్ల ప్రణాళికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. అన్ని విభాగాల అధికారులను సంప్రదించి సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

చుక్కల భూముల విషయమై కలెక్టర్ తో వేమిరెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ హరి నారాయణన్‌ని కలిసి చుక్కల భూముల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 163 లో తొలగించబడిన చుక్కల భూముల వివరాలను జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలోని నిషేధపు జాబితాల నుండి తొలగించుటకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ హరి నారాయణన్ ఈ విషయమై ఇప్పటికే జిల్లా రిజి స్ట్రార్ కి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. తొలగించ వలసిన చుక్కల భూములు సుమారు 31960 ఎంట్రీల లో ఇప్పటివరకు 20981 ఎంట్రీలు, అధికారులు నిషేధపు జాబితా నుండి తొలగించారని మిగిలిన ఎంట్రీల తొలగింపు కార్యక్రమం ముమ్మరంగా జరుగు తుందని తెలిపారు. తొలగించిన భూముల వివరాల జాబితా లను ప్రజలకు సమాచారం నిమిత్తం అన్ని రెవెన్యూ కార్యాల యాలలో త్వరలో ప్రచురిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ చర్చల్లో జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వం

వామపక్ష కార్మిక సంఘాలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, ఏఐఎఫ్టియు(న్యూ) వామపక్షాల ఆధ్వర్యంలో వామ పక్ష కార్మిక సంఘాల పిలుపు లో భాగంగా బుధవారం నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, ఏఐఎఫ్టియు(న్యూ) రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్ బాబు, ఐఎఫ్‌టియు నాయకులు రాంబాబు మాట్లాడుతూ మూడు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 9,000 కోట్లకు అమ్మాలని చేసిన నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 32 మంది బలిదానాలతో, 62 మంది పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో, 30 గ్రామాల ప్రజలు తమ వ్యవసాయ భూమిని త్యాగంచేస్తే విశాఖ ఉక్కును పోరాడి సాధించుకున్నామని తెలిపారు. 30 వేల మందికి ప్రత్యక్షంగా,లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే నవరత్న హోదా కలిగిన విశాఖ ఉక్కుని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ కానివ్వమని ప్రతిజ్ఞ చేశారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రజల సంపదతో నిర్మించుకున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ నకిలీ దేశభక్తిని ప్రచారం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో 13 లక్షల పోస్టులు ఖాళీలు ఉండగా, ఉద్యోగాల కోసం ఎదురుచూసే చదువుకున్న నిరుద్యోగులకు ఈ ప్రైవేటీకరణ విధానం శాపంగా మారిందన్నారు. రెండు సంవత్సరాల నుంచి విశాఖ ఉక్కు గేటు వద్ద కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాల ఫలితంగానే నేటికీ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయలేకపోతున్నారని, ఈ పోరాటాన్ని రాష్ట్ర ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు మరింత ఉధృతం చేస్తేనే విశాఖ ఉక్కును కాపాడుకో గలుగుతామని తెలిపారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి మా పని అయిపోయిందని చేతులు దులుపు కోవడం కాకుండా, పోరాడుతున్న ప్రజా సంఘాలతో, కార్మిక సంఘాలతో కలిసి రావాలని, లేకుంటే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ షాన్ వాజ్ ఏఐటీయూసీ నాయకులు చెన్నయ్య రమణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఇన్సాఫ్ నాయకులు అహమ్మ ద్, గౌస్, సిఐటియు నాయకులు టీవీవి. ప్రసాద్ జి. నాగేశ్వర రావు కత్తి శ్రీనివాసులు, పి సుధాకర్ ఆర్ శ్రీనివాసులు రైతు సంఘం నాయ కులు మూలివెంగయ్య, పి శ్రీరాములు, ఐఎఫ్టి యు నాయ కు లు రాంబాబు, ఏఐఎఫ్‌టియు (న్యూ) యానా ద య్య పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం సంబంధించి ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరాల కిందట విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున పోరాడి32 మంది బలిదానంతో సాధించుకున్నామన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అదానికి అమ్మడానికి బిజెపి ప్రభుత్వం పూనుకుందని, 810 రోజుల నుండి ఆ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయకూడదనిఆ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగులు నిరవధిక ఆందోళన , దీక్షలను చేస్తున్నప్పటికీ కేంద్రం ప్రభుత్వం గానీ ,రాష్ట్ర ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అల్లాడి గోపాల్ కే. పెంచ ల నరసయ్య ప్రసాద్, దేవతాటి సంపత్ కుమార్, బాబు, మౌలాలి, సుబ్బయ్య, చిట్టిబాబు, బాలాజీ వెంకటస్వామి పాల్గొన్నారు.

హరిత వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె వాణి ఆధ్వర్యంలో హరిత వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శిసీనియర్సివిల్ జడ్జ్ వాణి మాట్లాడుతూ న్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు పేదరికం సామాజికంగానూ ఆర్థికంగానూ వెనుకబాటుతనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదు. అయితే 39 (రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది. సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ, పోషణ తల్లిదండ్రు లను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం చే హేయకరమైన విషయం బిడ్డలను పెంచి ఉద్యోగులు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదు చాలామంది తల్లిదండ్రులను వృద్ధులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు బంధువులు నిర్లక్ష్యం చేయడం, ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతున్నారు. వృద్ధాప్యంలో ఎలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని, మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలిపారు. హరిత వృద్ధుల ఆశ్రమం ప్రసిడెంట్ కె రాజేశ్వరి పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి లేదు.. ఇదేం కర్మ మన రాష్ట్రానికి: టిడిపి

విశాలాంధ్ర - వరికుంటపాడు: వరికుంటపాడు మండలం దక్కునూరు గ్రామంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల పరిపాలనలో అభివృద్ధి అనే మాట లేకుండా రాష్ట్రాన్ని పరిపాలించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచాడని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ సెంటర్ నందు జరుగుతున్న మాలెం కౌశిక్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర మధుసూదన్ రావు, చంద్ర వెంకయ్య నాయుడు, ముజ్జే లక్ష్మీనారాయణ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి భూరి రీ సర్వే

విశాలాంధ్ర -ఉదయగిరి: మండలంలోని రైతులు భూమి రి సర్వేకు సహకరించాలని స్థానిక తహశీల్దార్ సాన శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణం పల్లి లో రైతులకు భూరి సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచ భూరి సర్వే పంచాయతీలో జరుగుతుందని ఆయన అన్నారు రెవెన్యూ సిబ్బందికి రైతులు ప్రజలు సహకరించాలని కోరారు. తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. రైతులు సర్వే సిబ్బందికి తమ వద్ద ఉన్న దస్తావేజులు చూపించి సహకరించాలని అన్నారు భూ రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించారు అనంతరం స్థానిక గ్రామ8 సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని అన్నారు. ప్రజలకు సహకరించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. 100 శాతం సర్వేలు పూర్తి చేయాలని సచివాల సిబ్బందికి సూచించారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సచివాల సర్వర్ రమాకాంత్ కార్యదర్శి శిల్ప సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కలసిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: చెన్నై లోని థియోసాఫికల్ సొసైటీ ప్రాంగణంలో డిఎంకె అధినేత తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌తో కలసి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ప్రాతః కాల సమయంలో వాకింగ్ కలిసి చేశారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో అమలు జరుపుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బీద మస్తాన్ రావు తమిళ నాడు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ సభ్యురాలుగా రమాదేవి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ సభ్యురాలుగా అడ్వకేట్ రమాదేవి సభ్యురాలుగా నియమించబడిన సందర్భం గా బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు తోడ్పడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం మనోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు బార్ అసోసి యేషన్ అధ్యక్షులు పి. ఉమామహేశ్వర్ రెడ్డి, సెక్రెటరీ రోజారెడ్డి పా ల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీతారాముల గ్రామోత్సవం

విశాలాంధ్ర-అనుమ సముద్రంపేట: మండలంలోని అనుమ సముద్రం పంచాయతీ మజర అంబేద్కర్ కాలనీలో సీతారాముల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి ఉభయ దాతల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేశారు. అర్ధరాత్రి దాటిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను హనుమంత వాహనంపై ప్రతిష్టించి బ్రహ్మోత్సవం నిర్వహించారు. కాలనీలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

జలదంకి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన

విశాలాంధ్ర -జలదంకి: జలదంకి తహశీల్దారు కార్యాలయం ఎదుట జలదంకి గ్రామ రైతులు ఆందోళన చేపట్టిన ఘటన బుధవారం జరిగింది. సొంత పొలాలలో మట్టి ని తమ ఇంటి అవసరాల కోసం ట్రాక్టర్ల లో తీసు కొచ్చుకుం టుంటే రెవెన్యూ అధికా రులు అడ్డు కుంటున్నారని రైతన్నలు ఆరోపిం చారు. అక్ర మం గా జెసిబి లతో టిప్పర్ల ద్వారా మట్టి రవాణా జరుగు తుంటే పట్టించు కోవ డంలే దన్నారు. ఇలా అయితే పొలాలలో మరమ్మతులు చేసుకో లేక పోతు న్నామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

పెంచలకోనలో కందుకూరు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్స వాలలో డాక్టర్ కందుకూరు కిష్టయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్,డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు కొన్ని సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాల లో వారి తండ్రి ప్రారంభించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ కందుకూరు కిష్టయ్య మృతి చెంది కొన్ని సంవత్స రా లు అయిన ఆయన జ్ఞాపకా ర్థం ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు ఇస్తామని డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్ తెలిపారు.

కాగితాలపూరులో డ్రోన్ తో రీ సర్వే

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలంలోని కాగి తాలపూరు గ్రామంలో బుధవారం డ్రోన్ తోరీ సర్వే చేశామని, మం డలంలో ఇప్పటికే పలు గ్రామాలు సర్వే పూర్తి చేశామని మిగిలిన గ్రామాలు త్వరలో పూర్తిచేస్తామని మండల సర్వేర్ గోపికృష్ణ తెలిపారు. ఈ సర్వే డిటి శ్రీకాంత్ రెడ్డి, సచివాలయం సర్వేర్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో జగనన్న భూ రక్షక కార్యక్రమంలో భాగంగా కాగితాలపూరు రెవెన్యూ లో సర్వే అఫ్ ఇండియా టీమ్, మనుబోలు సర్వే బృందం వారి సహకారం కాగితాలు పూరు సర్పంచ్ చెముడు గుంట ఏడుకొండలు, సచివాలయ కన్వీనర్ గుమ్మా రవీంద్ర ఆధ్వర్యంలో,గ్రామంలో లోని రైతుల సమక్షంలో భూములు రీ సర్వే చేశారు. జగన్ అన్న ప్రవేశ పెట్టిన ఈ పథకం ప్రతి రైతుకు చాలా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సర్వేర్, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధి..కుటుంబాల సంపూర్ణ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం పొదలకూరు మండలం కనుపర్తి పంచాయతీ లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి కాకాణి కి ప్రజలు జేజేలు పలికారు. తొలుత గ్రామంలో 2 కోట్ల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కాకాణి ప్రారంభిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్న వైనం తెలుసుకునేందుకు, ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి ని అందించడానికి గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. అత్యంత పారదర్శకంగా ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమం అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం కలగలిపిన సుపరిపాలనను కొనసాగిస్తామన్నారు. వ్యవ స్థలను అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేసే ప్రతిపక్ష పార్టీ నాయ కులకు చెంప పెట్టు లాంటి తీర్పు వచ్చిందని, గత ప్రభుత్వ అవినీతిని వెలికి తీసే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణు గోపాల్ రెడ్డి , ఎంపీడీవో నగేష్ కుమారి, తహశీల్దార్ ప్రసాద్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

- మాదిగల ఆకాంక్ష పై రూరల్ ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడరు?
- సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కేంద్రంలో మాదిగలు సభలు, సమావేశాలు, వివిధ కార్యక్రమాల నిర్వహణకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని నిర్మించాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలు, కమ్యూనిటీ హాల్స్ పై ప్రశ్నిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాదిగలకు సంబంధించిన ప్రధాన సమస్యపై మాత్రమే ఎందుకు మాట్లాడటం లేదన్నారు. మాదిగలు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఓట్లు వేయలేదా అని ఆయన ప్రశ్నించారు. నెల్లూరు రూరల్ లోని బట్వాడి పాలెం లో గతంలో బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ ను నిర్మించారని వివిధ కారణాలతో దానిని హాస్టల్ గా మార్చి వేశారన్నారు. గత పది సంవత్సరాలుగా జగ్జీవన్ రామ్ భవనం కోసం తమ పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సేవాసమితి కాకి శీనయ్య మాట్లాడుతూ మాదిగుల చిరకాల వాంఛ అయిన బాబు జగ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాలును వెంటనే జిల్లా

ప్రజా ప్రతినిధులు స్పందించి నిర్మింప చేయాలని లేదంటే మాదిగల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుదుముల సుబ్బారావు, దేగ రవి రాఘవేంద్ర వెంకట్రావు,జాలాదిశ్రీనివాసులు, సాల్మన్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షమమే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల సంక్షమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్రిపాడు మండలం పల్లవోలు సచివాలయం పరిధిలోని తిక్కవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గజపూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి సంక్షేమ లబ్ది కరపత్రాలను అందచేశారు. ముఖ్యమంత్రి అందచేసిన సంక్షేమ పథకాలన్ని అందాయా లేదా... ముఖ్యమంత్రికి ఏం చెప్పామంటారు అంటూ లబ్దిదారులను అడిగి తెలుసు కున్నారు.గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి పలువురు తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్య పరిష్కరించేలా అధికారులు చూడాలని ఆదేశించారు. ఓ దివ్యాంగుడు తనకు పింఛను నగదు బతుకుదెరువుకు సరిపోవడం లేదని, సహాయం చేయాలని అర్థించడంతో పరిష్కరించేలా చూస్తానని అన్నారు.చుక్కల భూముల సమస్య ఉందని పలువురు గ్రామస్తులు ఆయనకు తెలపడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు నడుం బిగించారని, ఇప్పటికే చుక్కల భూముల సమస్యను పరిష్కరించారని, సాదాబైనామా కోసం జీఓ విడుదల చేశారని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి తెలిపారు. హైలెవల్ కెనాల్ ద్వారా తమ గ్రామానికి నీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు పలువురు కోరడంతో పనులు జరుగుతున్నాయని, ఈ విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలుపుతున్న ప్రతి సమస్యను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, ప్రతి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయమై ప్రధానంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలో కోట్లాది రూపాయల సంక్షేమ, అభివృద్ధి కోసం నిధులు అందచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మరోమారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం, మొగళ్లూరు గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 2వ రోజు గురవయ్యపాళెం, మొగళ్లూరు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి పర్యటించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి గురవయ్యపాళెం గ్రామంలో 87 లక్షల రూపాయలతో, మొగళ్లూరు గ్రామంలో 85 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను మొగళ్లూరు గ్రామంలో సచివాలయ భవనం, సిమెంటు రోడ్లు, రక్షిత మంచినీటి పథకం, సైడ్ డ్రైన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మొగళ్లూరు సచివాలయ పరిధిలో 2 కోట్ల 66 లక్షల రూపాయలతో నిర్మించిన అభివృద్ధి పనులను పూర్తి చేసి, ప్రారంభించారు. అర్హత కలిగిన ప్రతి కుటుం బానికి, ఆర్థికంగా అండగా నిలవాల్సిన అవసరమున్న ప్రతి కుటుంబానికి జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. సుదీర్ఘ కాలంగా, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి, గ్రామాలలోని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలను పరిష్కరించి, ప్రజల నుండి వచ్చిన సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, ప్రజలతో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసాస్తామన్నారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి పంచాయతీ రాజ్ అధికారులు అత్యధిక ప్రాధాన్య త ఇవ్వాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. కలెక్టరేట్ లోని తిక్కన మీటింగ్ హాల్ లో డివిజనల్ పంచాయతీ అధికా రులు, ఈవోపీఆర్డీలతో మంగళవారం కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ,తాగునీటి సరఫరా, వీధి దీపాలు, గ్రామీణ రోడ్ల నిర్వహణ పై ఇఓపిఆర్డీలు, గ్రామ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో వాటర్ ట్యాంకులు, ఒహెచ్ఎస్ఆర్ , సంపులు, ప్రతి 15 రోజులకు ఒకసారి కచ్చితంగా పరిశుభ్రం చేయాలన్నారు. తాగునీటి వనరులు క్లీనింగ్ చేసేది రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అధికారులు సందర్శించినప్పుడు రిజిస్ట ర్లు తనిఖీ చేయాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితం కావడం వల్ల ఏవైనా అంటూ వ్యాధులు వస్తే గ్రామ కార్యదర్శులు, ఈవోపి ఆర్డి లపై చర్యలు తీసుకుంటామన్నారు. వీధి దీపాలపై ఏవైనా ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలన్నారు. చెరువులు సైకిల్ స్టాండ్స్ లీజుకు తీసుకున్న వారి వద్ద నుండి ముందుగానే లీజు డబ్బు వసూలు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే చెల్లించాల్సిన వారు ఉంటే తప్పని సరిగా వసూలు చేయాలన్నారు. గ్రామాలలో స్పందనలో వచ్చే సమస్యలను గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపించాలని ఏ సమస్య మళ్లీ ఉత్పన్నం కాకూడదన్నారు. దోమలు ప్రబలకుండా మడుగులలో, కాలువలలో మురికి నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారి జడ్పీ సీఈవో చిరంజీవి సమీక్షించారు.

ఘనంగా ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నిరుద్యోగ యువతను మోడీ మోసం చేశారని, జగన్ ప్రభుత్వాలను సాగనంపాలని యువత కు ఏఐవైఎఫ్ నాయకులు పిలుపు నిచ్చారు. అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నెల్లూరు సంతపేట లోని సీపీఐ కార్యాలయం వద్ద జరిగింది. ఏఐవైఎఫ్ జెండా ని జిల్లా కన్వీనర్ షేక్ మున్నా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జనాభా కంటే నిరుద్యోగ సమస్య రోజు రోజుకు గణనీయంగా పెరుగు తుందని, పాలకుల స్వార్థ ప్రయోజనాల కోసం యువత ను పక్కదారి పట్టిస్తూ ఎన్నికల సమయంలో మోస పూరిత హామీలు ఇస్తూ ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయ కుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నా యన్నారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని. ఇవి చాలక విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేయదానికి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నోరు మెదపక పోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం తమ కార్యకర్తలకు కార్పొరేషన్, నామినేటెడ్ పదవుల ద్వారా పదవులు ఇచ్చి రాజకీయ నిరుద్యోగ సమస్య తీర్చింది తప్ప మిగిలిన ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదనీ, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాల తీరు మార క పోతే రాబోయే ఎన్నికల్లో పాలకులకు నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో నగర అధ్యక్ష కార్యదర్శులు వాహనాల మధు, గౌస్ బాషా, బాదుల్లా, సాంబార్ షబ్బీర్, నయుం ముత్యాలు, సుధా వెంకటేశ్వర్లు, అద్దా మసూద్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఉపాధిహామీ పథకం మండలంలో లక్ష్యంవైపు దూసుకెళుతోంది. ఉన్న ఊరిలోనే శ్రమజీవులకు పనులు కల్పిస్తూ వారికి ఉపాధి చూపుతోంది. ఈ క్రమంలో మండలంలోని కూని పాలెం పంచాయ తీలో వర్క్ ఐడి 86610 నెంబర్ లోని దామా వారి కుంటలో ఉపాధి హామీ పనులు ముమ్మ రంగా సాగుతున్నాయి. ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి హామీ పనులకు వెళుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు గ్రామస్థులకు ఉపాధి హామీ పనులు కల్పించటంలో ఎంతో కృషి చేస్తున్నారు. ఈ పనులను ఏపీఓ సమీర్ బాషా , టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాదు పనులను పర్యవేక్షిస్తూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 6 గంటలకు పనులకు వచ్చి 10గంటల వరకు పనులు చేసుకొని ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్దేశించిన కూలి పొందాలని కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఉపాధి కూలీలకు ఫీల్డ్అసిస్టెంట్ శ్రీనివాసులు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందించారు.

నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం

ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర-నెల్లూరు: నెల్లూరు రూరల్ మం డల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ అధ్యక్షతన నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలకు జిల్లా ప్రజా పరిషత్ నిధులు 15వ ఆర్థిక సంఘం, జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్ ద్వారా మండలాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు విడుదల చేశారు. నెల్లూరు రూరల్ మండలంకు జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి 24 పనులకు గాను 2 కోట్ల ఎనభై నాలుగు లక్షల 75 వేల రూపాయలు, మండలం లోని వివిధ గ్రామాలలో పనుల కోసం జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్ నుండి6 పనులకు ముప్పై లక్షల నలభై వేల రూపాయలను మంజూరు చేశారు. అన్ని శాఖల గ్రామ స్థాయి మండల స్థాయి అధికారులందరూ ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథ కా లను మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సకాలంలో అందే విధంగా చర్యలు తీసు కోవాలని కోరుకుంటున్నానన్నారు. నెల్లూరు రూరల్ మండల అభివృద్ధికి జిల్లా ప్రజా పరిషత్ తరపున జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గా అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సర్పంచులు, మండల స్థాయి నాయకులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అన్నిశాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పచ్చళ్లు ఊరగాయల తయారు విధానం పై శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళ లకు పచ్చళ్లు ఊరగా యల తయారీ విధానం పై అదాని ఫౌండే షన్ ఆధ్వర్యంలో బుధవారం పోర్టు లోని అదాని ఫౌండేషన్ కార్యాలయంలో శిక్ష ణ నిర్వహించింది. ముత్తుకూరు మండలం చలివేంద్ర గ్రామానికి చెందిన పది మంది మహిళ లకు ఈశిక్షణ ఇచ్చినట్లు అదాని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అదాని ఫౌండేషన్ కృషి చేస్తుందని అందులో భాగంగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉపాధికి తోడ్పడుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పచ్చళ్లు, ఊరగా యలు తయారీ విధానంపై శిక్షణ పూర్తి చేసుకొన్న వారు స్వంతంగా తయారు చేసిన పచ్చళ్లను మార్కెటింగ్ చేయడంలోనూ అదాని ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు,అనూష పాల్గొ న్నారు.

ఎమ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల పరిధిలోని గ్రామా ల్లోని ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఉదయగిరి నియోజక వర్గ వైసిపి పరిశీలకులు మెట్టు కూరు ధనంజయ రెడ్డి చలి వేంద్రాలను రాపూరు మండలంలో ను రాపూరు, గోనుపల్లి, పెనుబర్తి ఆకలి వలస, ఏపూరు లలో ఎంసీ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మెట్టు కూరు ధనంజయ రెడ్డి మాట్లా డుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతా యనే ఉద్దేశంతో, ఈ చలివేంద్రాలను ఎమ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ సొంత నిధులు వెచ్చించి ఏర్పాటు చేశామని తెలిపారు. ఎండా కాలంలో ప్రజలు అందరూ ఈ చలివేంద్రాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలు తీవ్రం గా ఉండటం తో ప్రజలు వడదెబ్బ తగల కుండా తగినన్ని జాగ్రత్తలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు నివాళి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ 54వ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వతంత్ర పోరాటం లో పాల్గొన్న ప్రముఖు లలో ఒకరన్నారు. దేశంలో ఉన్నత విలువలతో ఉన్న భారత మూడవ భారత రాష్ట్రపతి గా చేసిన సేవలకు ఆయనకి భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదు పొందిన వ్యక్తి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ని తెలిపారు. నేడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం దేశంలో మతం పేరిట చిలుకలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని కానీ స్వతంత్ర అనంతరం మత సామరస్యం, లౌకిక విలువలు కాపాడేందుకు డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎంతో పరితపించారనే తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని తీసు కోవాలన్నారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం కొంతమంది రాజకీయ ప్రముఖుల స్వాతంత్ర సమరయోధుల చరిత్రను పాఠాలను పాఠ్యపుస్తకాలు నుంచి తొలగించడం చాలా సిగ్గుచేటనే అన్నారు. నెల్లూరు జిల్లాలో ఉన్న అధికార యంత్రాంగం గాని, ప్రజా ప్రతినిధులు గాని డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతిని గాని, వర్ధంతిని గాని జరప కుండా వదిలేయడం చాలా బాధించాల్సిన విషయం అని, రాబోయే రోజుల్లో జిల్లా అధి కారులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, సయ్యద్ అన్సర్, పి. షబ్బీర్ 53వ డివిజన్ శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు 54వ డివిజన్ శాఖ కార్యదర్శి షేక్ జాఫర్ ఆవాజ్ సభ్యులు షేక్ ఉస్మాన్, షేక్ అమాన్, దస్తగిరి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర -ఉదయగిరి: అంతర్జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావు నగర్ పంచాయ తీకి జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచా యతీ అవార్డ్ దక్కడంతో బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో గ్రహీతలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చేలా ఆయా గ్రామ సర్పంచులు కృషి చేయాలన్నారు. వెంకట్రావు నగర్ గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయిలో పేదరిక నిర్మూలన అని అంశంపై ఉత్తమ పంచాయతీగా అవార్డు దక్కడం అభినందనలు ఇదే స్ఫూర్తితో జాతీయ రాష్ట్ర స్థాయిలో అవార్డులు దక్కే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గ్రామ సర్పంచ్ తిరుపతి కార్యదర్శి షేక్ అంచే హీనా డి డి ఓ కార్యదర్శి అమర్నాథ్ ను ఎంపీడీవో అభినందించారు. మండల విస్తరణ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ వెంకట్రావు నగర్ గ్రామ పంచాయతీకి ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు రావడం సంతోషంగా ఉంది అన్నారు ఇదే స్ఫూర్తితో మండలం లోని అన్ని గ్రామ గ్రామ పంచాయతీలకు అవార్డు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుపతి కార్యదర్శి షేక్ అంచె హే నా డి డి ఓ కార్యదర్శి అమర్నాథను ఎంపీడీవో శాలువాలతో, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో రేణుక జూనియర్ అసిస్టెంట్ గౌస్ అహ్మద్, మండల కార్యదర్శులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందజేసిన.ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కోవూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు ఉద్యోగ విజయోత్సవ సభ కు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆఫర్ లెటర్స్ అందించారు. నెల్లూరు జిల్లా కోవూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఉద్యోగ విజయోత్సవ సభకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చదువుకున్న ప్రతి ఒక్కరిని కంపెనీలే వారి వద్దకు వచ్చి ఉద్యోగాలకు ఎంపిక చేసుకోవడం సంతోషకరమని అన్నారు. తల్లి దండ్రులు పిల్లల్ని బాగా చదివించి సమాజంలో వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ.. విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. అనంతరం క్యాంపస్ డ్రైవ్ లో ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆఫర్ లెటర్స్ అందజేశారు.

భక్తుల సేవలో ఏపీఎస్ ఆర్టీసి: డిఎం

విశాలాంధ్ర-రాపూరు:ప్రముఖపుణ్యక్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈనెల 1 వతేది నుండి 7వతేది వరకు జరు గు బ్రహ్మోత్సవాలకు ఏపీఎస్ ఆర్టీసి జిల్లా మొత్తం మీద సర్వీస్ బస్సులు కాకుండా 80 బస్సు లను, రాజంపేట, బద్వేలి నుండి బస్సుల మొత్తం మీద 120 బస్సులు పెంచల కోనకు తిరుగు తాయని రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు రెండవ రోజైన మంగళవారం రెండు బస్సులు, పెంచ లకోన నైట్ అవుట్ పెట్టి ఉదయం 6గంటలకు కోన నుండి ఏర్పాటు చేశారు. బుధవారం మరో రెండు బస్సు లు పంపుతున్నామని, స్వామి వారి జయంతి గురువారం ఉదయం నుండే నెల్లూరు జిల్లా నుండి 80 బస్సులు, రాజంపేట నుండి, బద్వేలు నుండి బస్సులు అన్ని వై పుల నుండి 120 బస్సులు సర్వీస్ చేస్తుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాట్లు చేశామని, అంతే కాకుండా డ్రై వర్ల కు, కండక్టర్‌కు కూడా మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను, వారు కూడా ఇబ్బంది పడకుండా వారికి సౌకర్యాలు కల్పిస్తున్నామని, కోనలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ వద్ద భక్తులకు అన్ని సౌక ర్యాలను కల్పించామని ,భగవంతుని సేవ లో భక్తులు..భక్తుల సేవలో ఏపీఎస్ ఆర్టీసి సేవలందిస్తామని, ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితమని, సుఖవంతం అని, శుభప్రదం అని రాపూరు డిపో మేనేజర్ వై. అనిల్ కుమార్ తెలిపారు.

తహశీల్దారుచే మజ్జిగ చలివేంద్ర ప్రారంభం

- ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- వైసీపీ నాయకుల సమక్షంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు లో ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని తహశీల్దార్ లక్ష్మీనారాయణ బుధవా రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కంపేట మాజీ సర్పంచ్ ఎం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తున్నామని, ఇందులో భాగంగా ఈరోజు ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ప్రారంభించామని అన్నారు. అక్కంపేట గ్రామంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నడుస్తుందని తెలిపారు. ఇటీవల ముద్దుమూడిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్రారంభించిన సంగతి గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు తమ ఫౌండేషన్ సిద్ధంగా ఉందన్నారు. త్వరలో రెండు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాము పిలవగానే ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. మజ్జిగ చలివేంద్రం వేసవికాలం అంతా కొనసాగుతుందని తెలిపారు. మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, నెట్ క్యాప్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి మండల వ్యాప్తంగా చేస్తున్న సేవలను కొని యాడారు. వేసవికాలం ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా మజ్జిగ చలివేంద్రం ప్రారం భించడం అభినందనీయం అన్నారు. కిరణ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడి ఆశీస్సు లు ఉండాలని కోరారు. అనంతరం వైసీపీ నాయకులు సమక్షంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,వెంకన్నపాలెం వైసిపి నాయకులు రామిరెడ్డి ,ముంగర రవీంద్ర, రెడ్డి కిషోర్ నాయుడు, ఆవుల తులసిరాం ,షబ్బీర్, సర్వేపల్లి నియోజక వర్గం సోషల్ మీడియా కోకన్వీనర్ గుంజి రమేష్, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం: వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాల్ని, గతంలో ఎన్నడు , ఎవరు చేయ ని విధంగా సంక్షే మ పథకాల అమలు చేస్తున్న విధానాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లే లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో జిల్లా మహిళా విభాగాన్ని మరింత పటిష్టం చేస్తామని వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదా ల ప్రభాకర్ రెడ్డి తదితరులతో బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ జిల్లా కమిటీలకు సంబంధించి వారి సలహాలు సూచనలు తీసుకున్నారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలలో హంస వాహనం

విశాలాంధ్ర- రాపూరు: రా పూరు మండలం లోని ప్రము ఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్స వాల లో మూడవ రోజు ఉద యం 5 గంటలకు శ్రీ వార్లకు పూలంగి సేవ, ఉదయం 8.30 గంట లకు హంస వాహనంపై దేవదేవుడు సరస్వతి అలంకారంలో భక్తు లకు దర్శన మిచ్చారు. నృసింహుడు కోన లోని అలంకార మండ పంలో వివిధ రకాల పుష్పాలతో శోభా యమానంగా అలంకరించి హంస వాహనంపై కొలువు దీర్చి కోన విధుల్లో క్షేత్రోత్సవం నిర్వ హించారు. స్వామి వారి కి ఉద యం 11.50 గంటలకు స్నపన తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వ హించారు. సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ సేవ, రాత్రి 10 గంటలకు అత్యంత వైభవంగా బంగారు హనుమంతుని పై కొలువు దీర్చి, కోన మాడవీధుల్లో క్షేత్రోత్సవం నిర్వహించారు. ప్రధాన అర్చకులు సీతా రామయ్య స్వాములు, పెంచల పెంచలయ్య స్వాములు, పండి తులు, అర్చకులు, వేద మంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. భక్తులు నేత్రా నందంగా దర్శించు కున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వ హణ అధికారి కోవూరు జనార్ధ న్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ సిబ్బందితో భక్తుల సౌ కర్యల పై దృష్టి సారించారు.

మండు వేసవిలో చల్లటి ఆరోగ్యం

తాటిముంజలకు పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఎండాకాలం ప్రారంభం కాగానే తాటి ముంజలు మనకు దర్శనం ఇస్తాయి. శరీరాన్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. కొంత మందికి ఎండా కాలంలో వేడిని వీటినుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజల్ని తినాల్సిందే. తాటి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే కొన్ని సమస్యల నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవి లో శరీరానికి కావలసిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో వుండే విటమిన్ బి, ఐరన్, కాల్షియం శరీరానికి చాలా మేలు చేస్తాయి. ఈ ముంజలు రుచి లేత కొబ్బరిలా ఉంటుంది. అంతే కాకుండా మలబద్దకం, ఎసిడిటీ లాంటి ఆరోగ్య సమస్యలను కూడా దూరం చేస్తాయి. బరువును తగ్గిస్తుంది. తాటి ముంజల్లో శరీరానికి కావలసిన ఎ,బి,సి విటమిన్ లు, ఐరన్, జింక్, పాస్పారస్, పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. శరీరంలో వుండే విష పదార్థాలను మాయం చేస్తుంది. ఈ తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యలను కూడా తగ్గిస్తాయి. ఈ తాటి ముంజలో అధిక మొత్తంలో వుండే పొటాషియం మన శరీరం లో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది.ఈ తాటి ముంజలు వివిధ రకాల క్యూమర్స్ బ్రెస్ట్ కాన్సర్

కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమి కల్స్, ఆందోసయమీస్ వాటిని నిర్మూ లి స్తాయి. శరీరం లో బ్లుకోస్ స్థాయిని పెంచి శరీరానికి కావలసిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చే య డంలో కూడా ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరం కోల్పోయిన నీటిని అందించి అలసట నుంచి ఉప శమనం పొందటానికి తాటి ముంజల్ని తినడం ఎంతో మేలు చేస్తుంది. మార్కెట్లో తాటి ముంజలకు ప్రజల నుండి మంచి ఆధరణ లభిస్తుంది. అయితే కోవిడ్-19 ప్రభావం తాటి ముంజల పైనా పడింది. ముఖ్యంగా వీటిని పట్టణ ప్రాంతాలకు తీసుకొని పోయి అమ్ముకు నేందుకు కొనుగోలు దారులు సంతోషిసు_న్నారు. ఒక డజను ముంజలు 50 నుంచి 80 రూపాయల ధరకు విక్రయి స్తున్నారు. వీటిని తినడం వల్ల పొట్టకు సంబంధించిన వ్యాధులను నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

పుస్తకం హస్త భూషణం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యం లో బుధవారం నెల్లూరు స్వతంత్ర పార్కు దగ్గర జిల్లా గ్రంధాలయ సంస్థ దొడ్ల పద్మావతి శాఖా గ్రంథాలయంకు 100 పుస్తకాలను రిటైర్డు విశ్రాంత లేబర్ కమీషనర్ రాచపాలెం రఘు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు బహూకరించారు. ఈసందర్భంగా రాచపాలెం రఘు మాట్లాడుతూ పాత చొక్కా అయినా తోడుక్కో కానీ ఒక కొత్త పుస్తకం కొనుక్కో పుస్తకం వల్ల ఎంతో జ్ఞానాన్ని సంపాదించవచ్చునని తెలిపారు. అరవ రాయప్ప మాట్లాడుతూ పుస్తకం హస్త భూషణం లాంటిది. పుస్తకాలు చదివి గొప్ప గొప్ప వాళ్ళు చరిత్రలో పేరు ప్రఖ్యాత లు సంపాదించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్.స్కూల్ కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు, రచయిత కె.మురళీమోహన్ రాజు, లైబ్రేరియన్ పి.మంజుల, బి.సరళ, అసోసియేషన్ సభ్యులు సత్య నారాయణ, అలహరి వెంకటేష్ పాల్గొన్నారు.

పభుత్వ పెన్షన్ లబ్ధిదారులు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక సబ్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ పెన్షన్ లబ్ధిదారులు ఈనెల 9 లోగా ఈ కేవైసీ నమోదు చేయిం చు కోవాలని సబ్ ట్రెజరీ అధికారి సిహెచ్ మమత బుధవారం ప్రకటనలో తెలిపారు. స్థానికంగా మండలా ల్లో ఉండే నెట్ సెంటర్ ల తోపాటు సబ్ ట్రెజరీ కార్యాల యంలో ఈ కేవైసీ నమోదు చేసుకోవచ్చన్నారు. తప్పని సరిగా ప్రతి ప్రభుత్వ పెన్షన్ లబ్ధిదారుడు కేవైసీ నమోదు చేసుకోవాలని ఆమె పిన్షనర్లను కోరారు.